# ఆస్తుల్లో టాప్ 2లో బీఆర్ఎస్ ఎంపీలు

- మొదటి పేజీ తరువాయి
వారీగా ఆస్తులపై విశ్లేషణ జరిపి మంగళవారం ఈ మేరకు రిపోర్టును రిలీజ్ చేసింది.

**రాష్ట్రాల వారీగా తెలంగాణ ఎంపీలు టాప్**

ఆస్తుల విషయంలో రాష్ట్రాల వారీగా చూస్తే తెలంగాణకు చెందిన సిట్టింగ్ ఎంపీలు తొలిస్థానంలో ఉన్నారు. మొత్తం 24 మంది ఎంపీల ఆస్తులు రూ.6,294 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. తర్వాత స్థానంలో ఏపీ (36 మంది ఎంపీల ఆస్తులు రూ.5,427 కోట్లు), యూపీ (108 ఎంపీల ఆస్తులు రూ.3,340 కోట్లు), మహారాష్ట్ర (65 మంది ఎంపీల ఆస్తులు రూ.1,982 కోట్లు), పంజాబ్ (20 మంది ఎంపీల ఆస్తులు రూ.1,178 కోట్లు), కర్నాటక (39 మంది ఎంపీల ఆస్తులు రూ.1,339 కోట్లు), మధ్య ప్రదేశ్ (40 మంది ఎంపీల ఆస్తులు రూ.1,311 కోట్లు), తమిళనాడు (57 మంది ఎంపీల ఆస్తులు 1,203 కోట్లు), గుజరాత్ (37 మంది ఎంపీల ఆస్తులు) రూ.1,178 కోట్లు, వెస్ట్ బెంగాల్ (58 మంది ఎంపీల ఆస్తులు) రూ.1,050 కోట్లు అని వెల్లడించింది.

**బండి పార్థసారథి టాప్**

తెలంగాణకు చెందిన 24 మంది ఎంపీల్లో ఏడుగురి ఆస్తులు రూ.100 కోట్లకు పైనే ఉన్నాయని రిపోర్టులో ఏడీఆర్ వెల్లడించింది. మొత్తం 24 మంది ఎంపీల సగటు ఆస్తులు దాదాపు రూ.262 కోట్లుగా ఉన్నట్లు చెప్పింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 16 మంది ఎంపీల సగటు ఆస్తులు దాదాపు రూ.383 కోట్లుగా స్పష్టం చేసింది. వైఎస్సార్ సీపీకి చెందిన 31 మంది సగటు ఆస్తులు రూ.153 కోట్లు, టీడీపీకి చెందిన నలుగురు ఎంపీల సగటు ఆస్తులు రూ.100 కోట్లుగా పేర్కొంది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఎక్కువ ఆస్తుల కలిగిన ఎంపీగా బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి నిలిచారు. రూ.5,300 కోట్లతో సంపన్నుడిగా ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారు. తర్వాతి స్థానంలో వైఎస్సార్ సీపీకి చెందిన ఆయోధ్య రామిరెడ్డి రూ. 2,577 కోట్లతో సెకండ్ ప్లేస్ లో నిలిచారు. అతి తక్కువ ఆస్తులు కలిగిన ఎంపీగా వైఎస్సార్ సీపీ ఎంపీ గొడ్డేటి మాధవి ఉన్నారు. ఆమె ఆస్తులు కేవలం రూ.1,41,179 మాత్రమేనని రికార్డుల్లో చూపారు.రాష్ట్రంలో 13 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులుతెలంగాణకు చెందిన మొత్తం 24 మంది (లోక్ సభ, రాజ్యసభ) ఎంపీల్లో 13 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ వెల్లడించింది. 9 మంది ఎంపీలపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 16 మంది ఎంపీల్లో ఆరుగురిపై క్రిమినల్ కేసులు, ముగ్గురిపై సీరియస్ కేసులు ఉన్నట్లు పేర్కొంది. ఇక ఎంఐఎం పార్టీకి ఇద్దరు ఎంపీలు ఉండగా... వారిద్దరిపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నట్లు చెప్పింది. దేశవ్యాప్తంగా ఉన్న 763 మంది ఎంపీల్లో 306 మందిపై క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించింది. ఇందులో తెలంగాణకు చెందిన ఇద్దరు ఎంపీలపై.. మహిళలపై క్రైమ్ కేసులు నమోదయ్యాయి.

# సిటింగ్‌లకే సీట్లిచ్చాం!

- మొదటి పేజీ తరువాయి
పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ప్రగతిభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "కేవీపీ, షర్మిలలు తెలంగాణ వాదులట. వీళ్లే తెలంగాణ తెచ్చారట. మరి ఉద్యమంలో మేం ఎక్కడున్నామో!" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీజేపీలో కిషన్‌రెడ్డిని ముందు పెట్టి వెనుక నుంచి తెలంగాణ వ్యతిరేకి కిరణ్‌కుమార్‌రెడ్డి నడిపిస్తున్నారని, రేవంత్‌రెడ్డి వెనక కేవీపీ ఉన్నారని ఆరోపించారు. బహురూపులంతా మళ్లీ ఒక్కటవుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ముందుగానే 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించడంతో విపక్షాలు కకావికలం అవుతున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని, బీఆర్ఎసను ఎందుకు గెలిపించాలో వారే తమకన్నా బాగా చెబుతున్నారని అన్నారు. సాగునీరు, హైదరాబాద్ అభివృద్ధి, రైతుబంధు, పింఛన్లు తమను గెలిపించబోతున్నాయని చెప్పారు. కొంత అసంతృప్తి ఉన్నమాట వాస్తవమే అయినప్పటికీ మెజార్టీ ప్రజలు తమకే మద్దతుగా ఉన్నారన్నారు. దమ్ముంటే సిట్టింగులకు సీట్లివ్వాలని రేవంత్ సవాల్ చేశారని, అలాగే ఇచ్చామని, కేసీఆర్‌ను గజ్వేల్‌లో పోటీ చేయాలన్నారని, అక్కడి నుంచి ముఖ్యమంత్రి పోటీ చేస్తున్నారని ప్రస్తావించారు. వ్యతిరేకత ఉన్న ఒకటి రెండు సీట్ల గురించే పత్రికలు వ్యాసాలుగా రాస్తున్నాయని, దాన్ని కూడా తాము స్వాగతిస్తామని, రాజకీయాల్లో ఆ మాత్రం మసాలా ఉండాల్సిందేనని వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని కొనుగోలుచేసి ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేసిన కేవీపీ ఈ రోజు తెలంగాణవాదిగా చెప్పుకోవడం రాష్ట్ర ప్రజల ఖర్మ అన్నారు. ఉద్యమంలో ఎమ్మెల్యే పదవి వదిలిపెట్టని కిషన్‌రెడ్డి, తెలంగాణవాదుల మీదకు రైఫిల్ పట్టుకొని వెళ్లిన రేవంత్‌రెడ్డి అధికారం కోసం ముసుగు వేసుకొని వచ్చారన్నారు. రేవంత్ తెలంగాణవాది కాదు ఈ ప్రాంతానికి పట్టిన వ్యాధి అని వ్యాఖ్యానించారు.

**సోనియా ఇవ్వలే... మేమే తెచ్చుకున్నం**

దేశానికి స్వతంత్రం ఇచ్చింది బ్రిటిష్ వారు అని బ్రిటిష్ ప్రధాని రిషి సునక్ అంటే ఎంత దరిద్రంగా ఉంటుందో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది అంటే అంతే దరిద్రంగా ఉంటుందని కేటీఆర్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కాంగ్రెస్ ఇవ్వలేదని, ఇవ్వకుంటే వీపులు పగులగొడతామని ఉద్యమించి తామే సాధించుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఒకరైనా తెలంగాణ ఉద్యమంలో ఉన్నారా? ఒక్కరైనా.. రాజీనామా చేశారా? సమాధానం చెప్పాలన్నారు. ఐదు గ్యారెంటీల పేరిట హామీలు గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయినా రూ.4 వేలు పెన్షన్ ఇస్తోందా? అని ప్రశ్నించారు.

**కాళేశ్వరాన్ని తలదన్నేలా!**

కాళేశ్వరం ప్రాజెక్టును తలదన్నేలా 16న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు వెట్‌రన్ ప్రారంభం కానుందని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టి ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేసినా తాము దాన్ని పూర్తి చేశామన్నారు. ఒక్క పంపేనా? కాలువలేవీ? అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్న కాంగ్రెస్ నేతలు 1963లో నెహ్రూ ఎస్సారెస్పీ ప్రాజెక్టును ప్రారంభించినపుడు పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయో చెప్పాలని నిలదీశారు. ఆ ప్రాజెక్టు కాలువలు, ఉప కాలువలు ఇప్పటికీ తవ్వుతున్నామని చెప్పారు.

**జీ 20కన్నా... టీ 20పైనే జనం ఆసక్తి**

దేశానికి పనికొచ్చే పని ఒక్కటి కూడా మోదీ చేయలేదని కేటీఆర్ అన్నారు. దాన్ని పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికలను తెరమీదకు తెచ్చారన్నారు. బీజేపీకి గతంలో వచ్చినన్ని ఎంపీ సీట్లు ఈసారి రావని వ్యాఖ్యానించారు. ఎంపీలుగా బండి సంజయ్, అర్వింద్, మంత్రిగా కిషన్‌రెడ్డి రాష్ట్రం కోసం చేసిందేమీ లేదన్నారు. వారిని జనం మళ్లీ ఎందుకు గెలిపిస్తారని ప్రశ్నించారు. మోదీ ఘనంగా నిర్వహించిన జీ 20 సదస్సు కన్నా టీ 20 మీదే ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**సీట్ల లెక్కలు కుదరకనే**

కమ్యూనిస్టులతో సీట్ల లెక్కలు కుదరకనే పొత్తుకు వెళ్లలేదని కేటీఆర్ చెప్పారు. తమకు సిట్టింగ్ ఎమ్మెల్యేలే 105 మంది ఉన్నారన్నారు. వామపక్షాలు అడిగినన్ని సీట్లు ఇవ్వడం కుదరలేదని చెప్పారు. వొలికి పోయిన పాల గురించి మాట్లాడేది ఏముంటుందని వ్యాఖ్యానించారు. మతతత్వ పార్టీల మీద పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీల భావజాలాన్ని గౌరవిస్తామన్నారు.

**కాంగ్రెస్ నేతలపై ఐటీ, ఈడీ దాడులేవి?**

బీఆర్ఎస-బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందనే ఆరోపణను కేటీఆర్ ఖండించారు. మోదీని తామే గట్టిగా విమర్శిస్తున్నామని, తమ పార్టీ నేతలపైనే ఐటీ, ఈడీ దాడులు చేస్తున్నారని కేటీఆర్ ప్రస్తావించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలపై ఒక్క దాడైనా జరిగిందా? అని ప్రశ్నించారు. బండి సంజయ్‌ను మార్చి కిషన్‌రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పెట్టడం వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందన్న ప్రచారంపై ప్రశ్నించగా, ఆయన పీకిందేమీ లేదు.. ఈయన వచ్చి చేసేది కూడా ఏమీ లేదు...అని కొట్టి పారేశారు.

**ఎక్కేవాళ్లు ఎక్కుతారు,**

దిగేవాళ్లు దిగుతారుఖమ్మం జిల్లాలో పరిణామాలపై కేటీఆర్ స్పందిస్తూ, "బీఆర్ఎస్ రైలు లాంటిది. వెళ్తూ ఉంటుంది. ఎక్కేవాళ్లు ఎక్కుతారు. దిగేవాళ్లు దిగుతారు. తుమ్మల, పొంగులేటిలను మాత్రమే ఉద్దేశించి నేను ఈ మాటలు అనడం లేదు. రాజకీయాల్లో ఇవన్నీ జరుగుతుంటాయి" అన్నారు. మైనంపల్లిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారన్న ప్రశ్నకు, "తొందరెందుకు? ఏమీ మాట్లాడక పోవడం కూడా వ్యూహమే" అన్నారు.

# 22న కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్..?
# 40 మందిని ప్రకటించే చాన్స్

- మొదటి పేజీ తరువాయి
40 మంది అభ్యర్థులతో లిస్టును ప్రకటించే అవకాశముందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. అభ్యర్థుల ప్రకటన ఇప్పటికే ఆలస్యమైందని చాలా మంది నేతలు ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలోనే.. ఈ నెల 20న ఢిల్లీలో స్క్రీనింగ్? కమిటీ సమావేశాన్ని నిర్వహించి.. లిస్టును ఏఐసీసీకి ఇవ్వాలని పార్టీ నేతలు యోచిస్తున్నారని తెలిసింది. వాస్తవానికి ఈ నెల 19నే స్క్రీనింగ్? కమిటీ మీటింగ్? నిర్వహించాలనుకున్నప్పటికీ.. సీడబ్ల్యూసీ సమావేశాలు, పార్లమెంట్? మీటింగ్?ను దృష్టిలో పెట్టుకుని ఒక రోజు లేట్?గా సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది.అక్కడ లిస్ట్? ఫైనల్? కాగానే.. ఆ జాబితాపై ఏఐసీసీతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. మరోవైపు ఒకేసారి సగం మంది అభ్యర్థులను ప్రకటించాలని డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ.. 40 మంది పేర్లనే ప్రకటించాలని ఏఐసీసీ నిర్ణయించినట్టు తెలిసింది. ఆ లిస్టులోనే సీనియర్లందరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తారని పార్టీ నాయకులు అంటున్నారు. ఆ లిస్టు మీద వచ్చే ఫీడ్?బ్యాక్?ను బట్టి సెకండ్? లిస్టును ప్రకటించాలని ఆలోచిస్తున్నట్టు తెలిసింది.

## గంజాయి మాఫియాలో గన్ కల్చర్.. ఎస్కార్ట్ వెహికల్స్ తో గంజాయి తరలింపు

- మొదటి పేజీ తరువాయి
గంజాయి, కంట్రీమేడ్ పిస్టల్, రెండు మ్యాగజైన్స్,14 రౌండ్ల బుల్లెట్లు, మూడు కార్లు, డీసీఎం స్వాధీనం చేసుకున్నారు.ఈ అంతర్రాష్ట్ర ముఠాల వివరాలను సీపీ స్టీఫెన్ రవీంద్ర మంగళవారం వెల్లడించారు.

**వైజాగ్ టు మహారాష్ట్ర..**

ఉత్తరప్రదేశ్ లోని ముజఫరాబాద్‌కు చెందిన మహ్మద్ ఇనామ్(30) స్థానికంగా దోపిడీలు, దొంగతనాలు, బైక్ చోరీలు చేస్తుండేవాడు. ముజఫర్‌నగర్ ,మీరట్, మణిపురి పీఎస్‌లలో 11 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతడి ఫ్రెండ్ మహ్మద్ సాద్(21)తో కలిసి గంజాయి స్మగ్లింగ్ చేసేందుకు ప్లాన్ చేశాడు. హర్యానాలో ఉంటున్న కార్ మెకానిక్స్ బంటి కశ్యప్(26), లలిత్‌కుమార్ కశ్యప్(20)తో గ్యాంగ్ ఏర్పాటు చేశాడు.దమహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన గంజాయి పెడ్లర్ బబ్లూ షిండేతో డీల్ కుదుర్చుకున్నాడు. విశాఖపట్నం ఏజెన్సీ అరకు ప్రాంతం నుంచి మహారాష్ట్రకు గంజాయిని హైదరాబాద్ మీదుగా ట్రాన్స్‌పోర్ట్ చేసేందుకు ప్లాన్ చేశాడు. రాష్ట్రంలో పోలీసుల నిఘా ఎక్కువగా ఉండడంతో అడ్డుకున్న వారిపై దాడి చేసేందుకు కంట్రీమేడ్ పిస్టల్, మ్యాగజైన్స్, బుల్లెట్లను ఇనామ్ కొనుగోలు చేశాడు. అరుకు నుంచి 508 కిలోల గంజాయి ట్రాన్స్‌పోర్ట్ చేసేందుకు బబ్లూ షిండే నుంచి ఆర్డర్ వచ్చింది.

**కంట్రీమేడ్ పిస్టల్‌తో ఎస్కార్టింగ్**

అడ్వాన్స్‌గా ఇనామ్ రూ.4.5 కోట్లు తీసుకున్నాడు. నలుగురు కలిసి రెండు కార్లతో వైజాగ్ వెళ్లారు. పెడ్లర్ సుభాష్ వద్ద 2,3 కిలోల చొప్పున ప్యాక్ చేసిన 170 ప్యాకెట్లు తీసుకున్నారు. అరకు నుంచి హైదరాబాద్ మీదుగా సోలాపూర్ బయలుదేరారు. ఇనామ్, సాద్ ఎస్కార్ట్‌గా ముందు ట్రావెల్ చేశారు. ఇలా టోల్‌ప్లాజాల వద్ద చిక్కకుండా వచ్చారు. గంజాయి సప్లయ్ గురించి మేడ్చల్ ఎస్ వోటీ పోలీసులకు సమాచారం అందింది.

దీంతో దుండిగల్ పీఎస్ లిమిట్స్‌లోని ఓఆర్ఆర్‌పై ఎస్ వోటీ పోలీసులు నిఘా పెట్టారు. ముందుగా ఇనామ్, సాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిచ్చిన సమాచారంతో బంటి కశ్యప్, లలిత్‌కుమార్ కశ్యప్‌ను అరెస్ట్ చేశారు. రూ.కోటి 49 లక్షలు విలువ చేసే 508 కిలోల గంజాయి, కంట్రీమేడ్ పిస్టల్, మ్యాగజైన్స్, 14 రౌండ్ల బుల్లెట్లు, రెండు కార్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రిసీవర్ బబ్లూ, సప్లయర్ సుభాష్ పరారీలో ఉన్నారు.

**కూరగాయల ట్రేల మధ్య గంజాయి**

ఏపీలోని రాజమండ్రికి చెందిన గంజాయి సప్లయర్ రెహమాన్ మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు గంజాయి తరలిస్తున్నాడు. మహారాష్ట్ర సతరా జిల్లాకు చెందిన డీసీఎం డ్రైవర్ విశాల్ చంద్రకాంత్, సాగర్ భబన్ దేశ్‌ముఖ్‌తో కలిసి ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నాడు. ఒక్కో ట్రిప్‌కు రూ.28 వేలు ఇచ్చేవాడు.

# 'కిమ్' కర్తవ్యమ్?

- మొదటి పేజీ తరువాయి
ఎందుకు వెళ్లారు? పుతిన్‌తో ఏ అంశంపై చర్చలు జరుపుతారు? అమెరికా నిఘా సంస్థలు చెబుతున్నట్లుగా ఇరు దేశాల అధినేతల ఆయుధాల డీల్ కుదుర్చుకోనున్నారా? ఉక్రె యిన్‌పై దురాక్రమణతో అంతర్జాతీయ సమాజం.. ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు, అమెరికా నుంచి వెలిని రష్యా ఎదుర్కొం టోంది. ఐక్యరాజ్య సమితి ఆంక్షలను ఎదుర్కొంటున్న ఉత్తర కొరియా నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తే.. రష్యా మరిం త ఒంటరి అవుతుందనే వాదనలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచం దృష్టంతా.. కిమ్-పుతిన్ భేటీపైనే ఉంది.

**ఆయుధ బేహారి.. అయినా..!**

రష్యాకు ఆయుధ బేహారిగా పేరుంది. అయితే.. ఉక్రెయిన్‌పై దురాక్రమణ తర్వాత తన అమ్ముల పొదిలో ఉన్న క్షిపణులను ఎడాపెడా వాడేసింది. ఏడాదిన్నర గడుస్తున్నా యుద్ధం ఒక కొలిక్కి రాకపోగా.. పాశ్చాత్య దేశాలు, అమెరికా అండతో ఉక్రెయిన్ గట్టి ఎదురుదాడికి దిగుతోంది. ఈ యుద్ధం ద్వారా రష్యా పదివేలకు పైగా యుద్ధ ట్యాంకులు, ఆర్టిలరీ వ్యవస్థలు, డ్రోన్లను కోల్పోయిందని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస(సీఎసఐఎస్) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యా ఆయుధాల లేమిని ఎదుర్కొంటోందని సీఎసఐఎస్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయుధాల కొనుగోలు పుతిన్ ఎదురుచూస్తున్నారంటూ అమెరికా నిఘా సంస్థలు నెలరోజుల క్రితమే వెల్లడించాయి.

**ఉత్తర కొరియాపై ఆంక్షలు**

కిమ్ జోంగ్-2 హయాంలో ఉత్తర కొరియాలో అణుపరీక్షలు జరపడంతో.. 2000 సంవత్సరంలో ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఆ దేశంపై ఆంక్షలు విధించింది. భద్రతామండలిలో జరిగిన తీర్మానానికి అప్పట్లో రష్యా కూడా బాహాటంగా మద్దతిచ్చింది. ఆంక్షలు కొనసాగుతున్న దేశాలతో ఐరాస సభ్యదేశాలు ఎలాంటి ఆయుధాలను కొనుగోలు చేయకూడదనే నిబంధన ఉంది. అప్పట్లో ఆంక్షలకు మద్దతిచ్చిన రష్యా.. ఇప్పుడు వాటిని ఉల్లంఘిస్తూ ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు కొనుగోలు చేస్తుందా? అనే ఉత్కంఠతో ప్రపంచ దేశాలు కిమ్-పుతిన్ భేటీపై దృష్టి సారించాయి. ఉక్రెయిన్‌పై దురాక్రమణ తర్వాత క్రమంగా ఆంక్షల ఛత్రంలో ఇరుక్కుంటూ.. భద్రతామండలిలో అధ్యక్ష స్థానంలో మిత్రదేశాలున్న సమయంలో విటోతో గట్టెక్కుతున్న రష్యా అన్నింటికీ తెగిస్తుందనడంలో పెద్ద అనుమానం లేదని అంతర్జాతీయ సంబంధాల నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయుధాల డీల్ కోసమే కిమ్, పుతిన్ భేటీ అవుతున్నారని అభిప్రాయపడుతున్నారు. కిమ్-పుతిన్ భేటీపై ఇరు దేశాలు ఎలాంటి ప్రకటన చేయడం లేదు. కానీ, ఆయుధాలు, ఆయుధాగారాలతో ముడిపడి ఉన్న అధికారులే కిమ్ బృందంలో ఉండడంతో.. ఆయుధాల డీల్ కోసమే ఈ భేటీ అనే విషయం స్పష్టమవుతోంది. కిమ్ వెంట జో చున్ ర్యోంగ్ ఉన్నారు. ఆయన ఉత్తర కొరియా అధికార పార్టీ నేత. ఆయుధాల విధానాలను ఆయనే రూపొందిస్తారు. దీన్ని బట్టి.. కిమ్-పుతిన్ భేటీ కేవలం ఆయుధాల డీల్ కోసమేనని విశ్లేషకులు చెబుతున్నారు."

**కొరియాకు కావాల్సింది అన్నపానీయాలే**

ఉత్తర కొరియా ప్రస్తుతం దుర్భిక్ష స్థితిలో ఉంది. ఆర్థికంగా తీవ్రస్థాయిలో ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. కొవిడ్ కల్లోలం తర్వాత ఆ దేశం పరిస్థితి ఎంతలా దిగజారిందంటే.. "ఒక్కపూటే భోజనం చేయండి.." అంటూ కిమ్ ఆహారంపై ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో అన్నపానీయాల సరఫరాపై రష్యా నుంచి కిమ్ హామీ తీసుకుని, ఆ మేరకు ఒప్పందాలను కుదుర్చుకుంటారని తెలుస్తోంది. దీంతోపాటు.. శక్తి వనరుల విషయంలోనూ రష్యా సహకారాన్ని ఉత్తరకొరియా కోరుతోంది.

## చంద్రబాబుకు జైలే ఇల్లు..

- మొదటి పేజీ తరువాయి
చేశామని, ప్రత్యేక బ్యారక్ ఇచ్చామని కోర్టుకు సీఐడీ తెలిపింది. చంద్రబాబు తరఫున సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరఫున పొన్నవోలు సుధాకర్ రెడ్డి నిన్న సుదీర్ఘ వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును నేటికి వాయిదా వేశారు. ఈ రోజు చంద్రబాబు పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు చెప్పారు. పిటిషన్ తిరస్కరణ నేపథ్యంలో చంద్రబాబు తరఫు న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశముంది.

# చాట్‌జీపీటీ కాపాడిన ప్రాణం

న్యూఢిల్లీ, : అనారోగ్యంతో బాధపడుతున్న ఆ నాలుగేళ్ల అమెరికన్ కుర్రాడి అసలు సమస్య ఏంటో మహా మహా వైద్యులే కనిపెట్టలేకపోయారు! పేరొందిన ఆస్పత్రులూ.. రకరకాల వైద్యపరీక్షలూ.. ఇదీ అతడి సమస్య అని ఇదమిత్థంగా నిర్ణయించలేకపోయాయి!! కానీ, వారెవ్వరూ చేయలేకపోయిన పనిని.. కృత్రిమ మేధ(ఏఐ) ఆధారంగా తయారైన చాట్ జీపీటీ చేసింది. పంటివైద్యులు, నరాల వైద్యులు.. ఇలా 17 రకాల స్పెషలిస్టుల చుట్టూ తిరిగినా అర్థంకాని తన కుమారుడి అనారోగ్యం గుట్టును ఓ తల్లి కృత్రిమ మేధ సాయంతో కనిపెట్టింది. ఆ కథేంటంటే.. అమెరికాలోని కోర్ట్‌నీ అనే మహిళకు అలెక్స్ (4) అనే కుమారుడున్నాడు. పంటి నొప్పి, పొడవు పెరగకపోవడం, తలనొప్పి సహా పలు రకాలైన సమస్యలతో బాధపడుతున్న అలెక్స్‌ను ఆమె 17 మంది వైద్యనిపుణులకు చూపించారు. రకరకాల వైద్య పరీక్షలు చేయించినా ఆ బాలుడి అసలు సమస్య ఏమిటన్నది వారెవరూ కచ్చితంగా గుర్తించలేకపోయారు. దీంతో కోర్ట్‌నీ తన కుమారుడి సమస్యల్ని, అతడికి చేయించిన వివిధ వైద్య పరీక్షల నివేదికల వివరాలను ఒకరోజు చాట్‌జీపీటీకి ఇన్‌పుట్‌గా ఇచ్చి.. బాలుడి అసలు సమస్య ఏమిటని ప్రశ్నించారు. వాటన్నింటినీ విశ్లేషించిన చాట్‌జీపీటీ.. 'టెదర్డ్ స్పైనల్ కార్డ్ సిండ్రోమ్' అనే అరుదైన నరాల సంబంధిత సమస్యతో అలెక్స్ బాధపడుతుండవచ్చని సూచించింది. ఆ సూచన మేరకు మరోమారు నరాల వ్యాధుల నిపుణుల వద్దకు వెళ్లి, ఆ వ్యాధి తాలూకు గుర్తింపు పరీక్షల్ని చేయించిందామె. చాట్‌జీపీటీ చెప్పిందే నిజమని ఫలితాల్లో తేలింది. వెంటనే బాలుడికి వైద్యులు సర్జరీ నిర్వహించారు. బాలుడు కోలుకుంటున్నాడు. వెన్నెముకలో కండరాల కదలికలు సరిగ్గా లేకపోవడం వల్ల నరాల సమస్య తలెత్తడాన్ని టెదర్డ్ స్పైనల్ కార్డ్ సిండ్రోమ్‌గా వ్యవహరిస్తారు.

## 'దేశద్రోహం'పై పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి ఐదుగురు సభ్యుల బెంచ్‌కు నివేదిస్తాం

- మొదటి పేజీ తరువాయి
చట్టాలను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం నెల రోజుల క్రితం పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. పై బిల్లులను స్థాయీ సంఘానికి నివేదించినందున, ఈ బిల్లులతో దేశద్రోహం సెక్షన్‌లో మార్పులు సంతరించుకుంటున్నందున ప్రస్తుతానికి రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలనే ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. దేశద్రోహం (124ఎ) సెక్షన్ కొన్ని మార్పులతో కొత్త చట్టాల్లోనూ కొనసాగబోతోందని, ఇప్పటికే పెట్టిన కేసులకు పాత చట్టాలే వర్తించబోతున్నాయని ప్రస్తావించిన సుప్రీంకోర్టు ఈ కారణంగానే రాజ్యాంగ ధర్మాసనానికి నివేదిస్తున్నట్లు పేర్కొంది. 1962లో దేశద్రోహం సెక్షన్ రాజ్యాంగబద్ధతను సవాలు చేసినపుడు అది భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు-ఆర్టికల్ 19(1)(ఎ)-విరుద్ధంగా ఉందని పిటిషనర్లు పేర్కొనగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. తాజా పిటిషన్లలో దేశద్రోహం సెక్షన్... చట్టం ముందు అందరూ సమానులే (ఆర్టికల్ 14) అనే రాజ్యాంగ నిబంధనకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం దాన్నే విచారించనుంది.

# బీజేపీలో చీకోటి ప్రవీణ్ చేరిక వాయిదా!

- మొదటి పేజీ తరువాయి
రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో కిషన్ రెడ్డి రాకకోసం చాలాసేపు వేచి చూశారు. దీంతో చీకోటి అనుచరులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతసేపటికీ రాకపోయేసరికి చీకోటి బీజేపీ కార్యాలయం నుంచి వెనుదిరిగారు. బీజేపీ అంటే క్రమశిక్షణకు మారుపేరని, పార్టీ పెద్దలతో భేటీ తర్వాత కార్యాచరణను ప్రకటిస్తానని చీకోటి చెప్పారు.

# అనుభవం ఉంటే అరెస్టు చేయకూడదా..?

- మొదటి పేజీ తరువాయి
తప్పు చేస్తే సామాన్యుడిని మాత్రమే అరెస్టు చేసే చట్టాలను టీడీపీ ఏమైనా తెచ్చిందా..? అనుభవం ఉంటే తప్పు చేస్తే అరెస్టు చేయకూడదా..? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో మంత్రి తానేటి వనిత మీడియాతో మాట్లాడారు. నిన్న రాష్ట్రంలో ఎలాంటి బంద్ జరగలేదని, ప్రజలంతా యధావిధిగా వారి జీవన విధానాన్ని కొనసాగించారని చెప్పారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్రబాబు ప్రజాధనాన్ని లూటీ చేశారని సీఐడీ ఆధారాలతో సహా అరెస్టు చేసిందన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదని ఎందుకు ఆయన తరఫు లాయర్లు వాదించడం లేదని ప్రశ్నించారు. ఎంతసేపూ గవర్నర్‌కు చెప్పలేదు, ఎఫ్ఐఆర్‌లో పేరు లేదనే చిన్న చిన్న కారణాలు ఎందుకు వెతుక్కుంటున్నారు.. తప్పు చేయలేదని ఎందుకు వాదించడం లేదని నిలదీశారు. తప్పు చేసి మళ్లీ అక్రమ అరెస్టు అంటూ ప్రభుత్వం మీద, సీఎం వైయస్ జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో చంద్రబాబుకు పూర్తి భద్రత ఉందని, ఆయన కోరిన రీతిలో ఆహారం, సహాయకులను ఏర్పాటు చేశామని చెప్పారు. రాజకీయం కోసమే భద్రత లేదంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, చంద్రబాబు ఆరోగ్యంగా, పూర్తి భద్రత మధ్య ఉన్నారని చెప్పారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

- మొదటి పేజీ తరువాయి
చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు సీఎం వైయస్ జగన్‌ను కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి వారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందజేశారు. ఈనెల 18 నుంచి 26 వరకు 9 రోజుల పాటు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# అక్రమ రవాణా పూర్తిగా అరికట్టేలా ఇరువైపులా బోర్డర్ చెక్ పోస్టుల ఏర్పాటు

- జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి.
- ఇరు రాష్ట్రాల మధ్య మంచి సమాచార వ్యవస్థను అనుసంధానం చేసి నేరాలను అరికట్టాలి.
- రానున్న ఎన్నికల సందర్భంగా మహారాష్ట్ర చంద్రపూర్ నందు బార్డర్ సమావేశం నిర్వహణ.
- పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్న చంద్రపూర్ ఎస్పీ రవీంద్ర సినః పరదేశి.
- చంద్రపూర్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ.



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**ఆదిలాబాద్ జిల్లా// తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అక్రమ రవాణా నిర్వహించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నిన్న మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా నందు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు చంద్రపూర్ జిల్లా పోలీసు అధికారులు కలిసి బార్డర్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి సమాచార వ్యవస్థ కీలకంగా వ్యవహరిస్తుదని తెలిపారు. ఇరు రాష్ట్రాల మధ్య ఎలాంటి సమస్యలనైనా క్షణాల వ్యవధిలో పూర్తి సమాచార%శీ%తో వ్యవస్థలకు మందస్తుగా హెచ్చరికలు చేస్తూ, అంతర్రాష్ట్ర దొంగ లను, అక్రమ రవాణా చేస్తున్న మద్యం,డబ్బులు, దేశిదారు, గంజాయి ఇతర అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపవచ్చు అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తన ఉనికిని చాటేలా మావోయిస్టుల ప్రభావం ఉంటుందని వాటిని అరికట్టేలా మారుమూల ప్రాంతాలలో సైతం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఇరు రాష్ట్రాల మధ్య అసాంఘిక శక్తులకు ఎలాంటి ఆస్కారం ఇవ్వకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో విధులను నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమావళి వర్తించిన అనంతరం తీసుకోవాల్సిన చర్యలు ఇరు రాష్ట్రాల మధ్య బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం, పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యూ లను పూర్తి చేయడం, ఇతర సహితమైన అంశాలపై ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ఇద్దరు జిల్లాల ఎస్పీలు చర్చించారు.

అదేవిధంగా చంద్రపూర్ జిల్లా ఎస్పీ రవీంద్ర సినః పరదేశి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థకు చంద్రపూర్ జిల్లా పోలీసుల తరఫున పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. చంద్రపూర్ జిల్లాలో 24 గంటలు సమాచారం అందించే విధంగా కంట్రోల్స్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, సునీతమైన అత్యవసర విషయాలలో స్పందించే విధంగా తీసుకోవలసిన చర్యలపై, ఇరు రాష్ట్రాల బోర్డర్ సమస్యలపై, చర్చించడం జరిగింది.

అదేవిధంగా ఇరువైపుల చెక్పోస్టులను ఏర్పాటు చేస్తూ పశువుల అక్రమ రవాణా పై చర్చించడం జరిగింది. ఎన్నికల నియమావళి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి చంద్రపూర్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సమావేశము నందు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి, చంద్రపూర్ జిల్లా ఎస్పీ రవీంద్ర సినః పరదేశి,అదిలాబాద్ జిల్లా నుండి అదిలాబాద్ డిఎస్పీ వి ఉమెందర్, ఉట్నూర్ డిఎస్పీ సి హెచ్ నాగేందర్,డి సిఐ అర్ బి డిఎస్పీ సి హెచ్ శ్రీనివాస్ జి, వరొర ఘడ్ చందూర్ డిఎస్పీ నోపని,మూల్ డిఎస్పీ మల్లికార్జున, సిఐ లు కే నరేష్, ప్రేమ కుమార్, జైనత్,గాధిగుడ ఎస్ఐ లు,మహారాష్ట్ర బోర్డర్ పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ యాదవ్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి కనీస వేతనం 26 వేలను ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది. తొర్రూర్ పట్టణ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొల్లం అశోక్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ గా కష్టపడుతున్నారు, ఎక్కువ సమయం పని చేస్తున్నారు వేతనం మాత్రం తక్కువ ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. అంగన్వాడి ఉద్యోగులకు ఉన్న సమస్యలు రిటైర్మెంట్ గ్రాడ్యుటి బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడిలకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని ఐసిడిసి ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి వారిని బలోపేతం చెయ్యాలని 2017 నుండి పెండింగ్ లో ఉన్న ఐఎడిఏ లను వెంటనే విడుదల చేయాలని 2018లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం అంగన్వాడి టీచర్లకు 1500 హెల్పర్లకు 750 మినీ వర్కర్లకు 1250 రూపాయలను దానికి సరిపడ బడ్జెట్ వెంటనే రిలీజ్ చేయాలని వారు తెలిపారు బడ్జెట్ ఉన్న అన్నిటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో సమానంగా అంగన్వాడీ కేంద్రాల్లో సెలవులు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం డి యాకూబ్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, తిమ్మిడి రవి అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు సుకన్య,శైలజ,లలిత, మంజుల, సాంబలక్ష్మి, పద్మ రాణి, ప్రమీల, మనోధార, సైదాబీ, సురేఖ, రామ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

## వైద్య కళాశాల ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**(ఉమ్మడి అదిలాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** కొమురం భీం జిల్లా// జిల్లా ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచి మరింత వేగంగా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైద్య కళాశాలల ఏర్పాటులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంకుసాపూర్ లో నిర్మిస్తున్న వైద్య కళాశాల భవనాన్ని ప్రారంభించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగార్జున చారి తో కలిసి వైద్య కళాశాల భవనం, ప్రయోగశాలలు, సిబ్బంది గదులు, తరగతి గదులు, వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చే వర్చువల్ విధానం ద్వారా వైద్య కళాశాలలు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాలోని వైద్య కళాశాలను అన్ని ఏర్పాట్లతో సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జెడ్ పి టి సి అరిగెల నాగేశ్వరరావు, ఎం పి పి మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన మహిళ ఆరోగ్య పథకాన్ని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గత పాలకులు మన నారాయణఖేడ్ ప్రాంతంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్లు లేకుండా చేసి వారి ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రజలకు ట్రీట్మెంట్ అందించి ప్రజల దగ్గర అక్రమంగా డబ్బును పోగు చేసుకున్నారని వారు ఆరోపించారు ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఖేడ్ ప్రాంతంలో అనేక ఆసుపత్రులు మంజూరు చేయించి నిర్మించాలని ఆయన తెలిపారు మంగళవారం ప్రారంభించిన ఆరోగ్య మహిళా పథకం ద్వారా గ్రామాల్లోని మహిళలు ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రానికి వచ్చి తమ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించుకుని వ్యాధులను నయం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి,జడ్పిటిసి కోట లలిత ఆంజనేయులు,%దీ=వా% మండల పార్టీ అధ్యక్షుడు ఎస్కే గంగారాం,తదితర గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు నాయకులు,ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు,%ూచీవీ% లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాదగిరి జన్మదిన వేడుకలు..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి యాదగిరి జన్మదిన సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు యూత్ నాయకులు ప్రజలు ఘనంగా శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ మంచి మనసుతో నన్ను ఆశీర్వదించి అభిమానించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు అన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటానని వారు అన్నారు.

## మాల్ కేంద్రంలో నేడు ఉచిత వైద్య శిబిరం - కేతవత్ లాల్ నాయక్




**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల, మాల్,బస్టాండ్ ఎదురుగా ఉచిత వైద్య శిబిరాన్ని కేతవత్ లాల్ నాయక్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారితో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు ఎవరైనా అనారోగ్యం ఉన్నవాళ్లు మీ సమస్యలను డాక్టర్ కు చెప్పి చెక్ చేయించుకోవాలి అన్నదాన కార్యక్రమం కూడ నిర్వహిస్తున్నారు

## ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందజేసిన పంజాల రామాంజనేయులు గౌడ్



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన గుమ్మడి ప్రేమ్ కుమార్ ఇటీవల జరిగిన యాక్సిడెంట్లో ఒక చేయిని పూర్తిగా కోల్పోవడం జరిగింది. అతని దిన పరిస్థితిని చూసిన భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానగరంలో ప్రజల ప్రాణాలకు శాపంగా మారిన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ : కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి...!



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** సోమవారం రాత్రి హయత్ నగర్ పాత రోడ్డు కుంగి పెద్దగుంత ఏర్పడడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ సామ రంగా రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్వనగరం వందల కోట్ల అభివృద్ధి అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల పట్ల కనీస బాధ్యత లేకుండా పోయింది, ఎప్పుడో నిర్మించిన ట్రంక్ లైన్ల మ్యాన్ హెూల్స్ జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్ల సంవత్సరానికి ఒకసారి కూడా మెయింటెనెన్స్ చేయకపోవడంతో ఏక్కడో మ్యాన్ హెూల్స్ ధ్వంసమై మురుగు నీరు దిగువకు వెళ్లకుండా హయత్ నగర్ డివిజన్ పద్మావతి కాలనీలో మ్యాన్ హెూల్స్ అన్ని పొంగి గత రెండు రోజుల కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని అధికారులకు తెలిపినప్పటికీ వారు సమస్యను పరిశీలించకుండా కేవలం నామమాత్రంగా మ్యాన్ హెూల్స్ శుభ్రం చేసి వెళ్లిపోయారని, ఆ సమస్యను పరిశీలించి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి, జలమండలి శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నేడు నగరంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, నగరంలో చిన్న వర్షం పడిన సరైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యత లేని రోడ్ల వల్ల ఎంతో మంది చిన్నారులు, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని వారు తెలిపారు. కనీసం డ్రైనేజీ మ్యాన్ హెూల్ కూడా ఏక్కడ ఉందొ గుర్తించలేని స్థితిలో జలమండలి శాఖ ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్, గోవిందా చారి, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ వెండి తొడిగే కార్యక్రమం




**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలంలోని ఉకల్ హవేలీ గ్రామంలో శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ధ్వజస్తంభ వెండి . తొడిగే .కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మరియు శ్రీ హర్ష కమిటీ సభ్యులు. ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రక్తదానం మహాదానం: పైళ్ళ శేఖర్ రెడ్డి

● శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :** భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని లలిత కలెక్షన్ దగ్గర మాతృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ కురుమేటి నవీన్ అధ్యక్షతన నిర్వహించినటువంటి రక్తదాన శిబిరాన్ని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా

వారు మాట్లాడుతూ తలసేమియా మరియు గర్భిణీ స్త్రీలు రక్తం సరైన సమయంలో అందక కొన్ని వందల మంది చనిపోతున్నారు వీటిని నిర్మూలించాలంటే ఇలాంటి రక్తదాన శిబిరాలు చాలా అవసరం యువత మరియు పెద్దలు ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్త కొరత లేని దేశంగా తీర్చిదిద్దాలన్నారు

ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పైల్ల రాజా వర్ధన్ రెడ్డి , ఎంపీపీ నూతి రమేష్ రాజు, స్థానిక ఎంపీటీసీ పలుసం రమేష్, స్థానిక సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, దేగల పాండు మన్నేం ప్రకాశ్ బట్టు సాయి శాంతి కుమార్, సంస్థ ఉపాధ్యక్షులు కురుమేటి నరేందర్, సంస్థ సలహాదారులు తొంట నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యాదగిరి జన్మదిన వేడుకలు..

**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి యాదగిరి జన్మదిన సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు యూత్ నాయకులు ప్రజలు ఘనంగా శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ మంచి మనసుతో నన్ను ఆశీర్వదించి అభిమానించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు అన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటానని వారు అన్నారు.

## ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించి లాభాల బాటలో పయనించాలని

జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు



**శుభ తెలంగాణ :** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లాఉద్యాన వనన మరియు పట్టు పరిశ్రమ శాఖ, వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణ సదస్సుకు జిల్లా కలెక్టర్ హరీష్ ముఖ్య అతిధిగా హాజరైనారు.

జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ సదస్సును ప్రారంభించారు. ఆయిల్ ఫామ్ ఫ్లాంప్లెట్ ను విడుదల చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ హరీష్ ఆయిల్ ఫామ్ స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో 5,500 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయుటకు లక్ష్యంగా నిర్దేశించినదని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి మళ్ళించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, దీని ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చుని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటితే నాలుగవ సంవత్సరం నుండి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30 సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి రూపంలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను అందిస్తోందని అన్నారు. ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత గురించి తెలుసుకోవాలని సూచించారు.

# అడగకుండానే అన్నీ ఇస్తున్న సీఎం కేసీఆర్ కు బీసీలు ఋణపడే ఉంటారు

- సమాజ ప్రగతిలో నాయీ బ్రాహ్మణుల సేవలు అమూల్యమైనవి.
- సమాజంలో తొలి వైద్యులు, వాయిద్యకారులు నాయీ బ్రాహ్మణులే.
- నాయీ బ్రాహ్మణ ఆత్మ గౌరవ సభలో డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు



**శుభ తెలంగాణ :** ఎలాంటి డిమాండ్లు, ఉద్యమాలు చేయకుండానే బీసీ ల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తెచ్చి బీసీ వర్గాలకు చేయూతనందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఈ వర్గాల ప్రజలు ఋణపడి ఉంటారని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. సమాజంలో నాటు వైద్యులుగా, క్షురక వృత్తి దారులుగా, మంగళ వాయిద్యకారులుగా, పురుడు పోసే తల్లులుగా నాయీ బ్రాహ్మణుల సేవలు నిరుపమానమైనవని, ఈ జాతికి సమాజం ఎప్పటికీ కృతజ్ఞతను కల్గి ఉంటుందని డాక్టర్ వకుళాభరణం పేర్కొన్నారు.

నాయీ బ్రాహ్మణుల డిమాండ్లు సమంజసమైనవే.. జాతీయ %దీజ% సంక్షేమ సంఘం అధ్యకుడు, ఎం.పి. ఆర్. కృష్ణయ్య:-

నాయీ బ్రాహ్మణులు చాలా కాలంగా కోరుతున్న డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆయన కోరారు. చట్ట సభలలో, అన్ని నామినేటెడ్ పదవులలో, ఈ వర్గాల ప్రతినిధులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. డిమాండ్ల సాధనకు ఐక్యంగా ఉద్యమించినప్పుడే వాటికి పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు.

మంగళవారం నాడు రవీంద్ర భారతిలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ "ఆత్మ గౌరవ మహాసభ" జరిగింది. ఈ సభకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస నాయీ అధ్యక్షత వహించారు. ముఖ్య, విశిష్ట అతిధులుగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ఆర్. కృష్ణయ్య, టిటిడి బోర్డు సభ్యులు యానాదయ్యలు పాల్గొని ప్రసంగించారు. సమన్వయ కర్తలుగా పసుపుల మోహన్, కోట్ల రామకృష్ణ, కె. రమేశ్, మురళి, శేఖర్, రాములు వ్యవహరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ... దేశంలో ఎక్కడా లేని విధంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ బీసీ లకు అనేక పథకాలను అమలు చేస్తున్న నెంబర్ (1) సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. ఆ ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీసీ కులాల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడానికి కుల భవనాల నిర్మాణానికై స్థలాలను కేటాయించి, భవన నిర్మాణాలను కూడా చేపడుతున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. నాయీ బ్రాహ్మణులకు కూడా రంగారెడ్డి జిల్లా, బాటసింగారం లో 2 ఎకరాల భూమిని, 2 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 250 యూనిట్ల విద్యుత్ ను సెలూన్ షాపులకు ఉచితంగా ఇస్తున్న విషయం తెలిసిందే అన్నారు. బీసీ బంధు ద్వారా కూడా ఒక లక్ష రూపాయల ఆర్థిక చేయూతను ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా కమిషన్ కు వచ్చి నివేదించాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని డాక్టర్ వకుళాభరణం తెలిపారు.

ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ... సుదీర్ఘ కాలంగా అనేక పోరాటాలతో ఎన్నో పథకాలను తేగలిగామని, మరిన్నికొత్త పథకాల కోసం పోరుబాట పడతామని ఆయన తెలిపారు. కుల సంఘాల ప్రతినిధులు అనైక్యతతో బలహీన పడితే సమాజంలో ఉనికి కోల్పోతారని, కలిసికట్టుగా ఉండి ప్రజలకు మేలు చేసే దిశగా కులసంఘాలు పని చేయాలని ఆయన కోరారు. టిటిడి పాలక మండలి సభ్యుడు యానాదయ్య ప్రసంగిస్తూ... తెలంగాణ పథకాలు గొప్పగా ఉన్నాయని అభినందించారు. తమ రాష్ట్రంలో కూడా అనేక పథకాలతో బీసీ లను అక్కడి ప్రభుత్వం ఆదుకుంటున్నదని ఆయన తెలిపారు. "ఆత్మ గౌరవ మహాసభ" కు రాష్ట్ర వ్యాప్తంగా నాయీ బ్రాహ్మణ ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సభ జరుగుతున్నంత సేపు రవీంద్రభారతి ప్రాంగణం ప్రతినిధులతో కోలాహలంగా సాగింది.

# వలిగొండ మండల కేంద్రంలో మహిళా ఆరోగ్య క్లినిక్ ప్రారంభం....



ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య క్లినిక్ నుభువనగిరి,శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావులు ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ యొక్క ఆరోగ్యం ఇంటింటికి సౌభాగ్యం అని,ప్రతి మంగళవారం మండల పరిధిలోని పిహెచ్ సి లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులను,ముందస్తుగా గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని, తమ యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ వైద్య పరీక్షల రికార్డులు మొత్తం తమ అందుబాటులో కూడా ఉంటాయని కలెక్టర్ కార్యాలయంలో కూడా పర్యవేక్షిస్తామని అన్నారు,అలాగే వైద్యాధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఆరు పీహెచ్ సి.లు గుండాల బీబీనగర్ పోచంపల్లి నారాయణపురం, వలిగొండ,యాదగిరిగుట్టలలో మహిళా ఆరోగ్య క్లినిక్ లు అందుబాటులోకి వచ్చాయని 30 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఖచ్చితంగా వైద్య పరీక్షలు,చేయించుకోవాలని సూచిస్తూ తెలియని ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ముఖ్యంగా ఓరల్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ లను ముందస్తుగా గుర్తించి వైద్యం చేయించుకుంటే నయమైపోతుందని, కచ్చితంగా వైద్య పరీక్షలు,చేయించుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఎంపీపీ నూతి రమేష్ రాజు జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి ఎంపీడీవో గీతారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి, సర్పంచ్ బోల్ల లలిత, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ ఎంపీటీసీలు పల్సం రమేష్,పల్లెర్ల భాగ్యమ్మ,కుందారపు యశోద వివిధ గ్రామాల సర్పంచులు,వైద్యాధికారులు డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, డాక్టర్ జ్యోతి,డాక్టర్ జుబేదా,జిల్లా హెల్త్ యూనియన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,జిల్లా వైద్య యూనియన్ మహిళ ప్రెసిడెంట్ సువర్ణ కుమారి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :** కళ్ళు కనబడని వారికి సేవ చేస్తే ఆ భగవంతుడికి సేవ చేసినట్టే-ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్

కుల, మత ,వర్గ ,విభేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ట్రస్టు సేవలు-ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్

ఈరోజు కొండాపూర్ డివిజన్ ప్రేమనగర్ నగర్ 'బి' బ్లాకులో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్,ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ ప్రారంభించారు.

ఎంతోమంది పేదవారు మా ట్రస్టు ద్వారా లబ్ధి పొంది సంతృప్తి పొందుతుంటే మాకెంతో గౌరవంగా ఉందని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

కుల ,మత, ప్రాంత విభేదాలు లేకుండా ట్రస్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మీరంతాఈ కార్యక్రమంలో పాల్గొని మీ ఆరోగ్యాన్ని కాపాడుకొని మీయొక్క పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు రాధాకృష్ణ యాదవ్, గోపాలకృష్ణ,ఆంజనేయులు సాగర్ ,రాజు, చంద్రశేఖర్ యాదవ్ ,రహమతుల్లా, రామ్ రెడ్డి, శంకర్ , రంగన్న, నరసయ్య, పద్మ, నర్మదా, లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం: పి వీ శ్యాంసుందర్రావు

**ఎన్నికలలో విజయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి**

**పార్టీలో చేరిన పలువురు యువకులు**

**పలు గ్రామాల్లో పార్టీ జెండాల ఆవిష్కరణ**

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గ్రామాలైన నాతాళ్ల గూడెం , నాగారం,గోకారం గ్రామాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్ర శేఖర్ సహకారంతో మండల శాఖ మరియు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నాతళ్ళ గూడెం గ్రామం నుండి ర్యాలీగా బయలదేరి నాగారం, గోకారం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ను చేపట్టడం జరిగింది మరియు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా నాతాళ్ళ గూడెం గ్రామంలో మేర మాటి మేర దేష్ కార్యక్రమంలో ఇంటి ఇంటికి తిరుగుతూ మట్టిని సేకరించడం జరిగింది , మరియు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని అన్నారు గ్రామాల్లో వేసిన సిసి రోడ్లు మరుగుదొడ్లు వీధిలైట్లు ప్రతి అభివృద్ధి కార్యక్రమం కూడా కేంద్రం నుండి సహకారం అందిస్తుంది అని అన్నారు రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి



అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు తెలంగాణలో కేసిఆర్ విద్య,వైద్యం ఉద్యోగులపరంగా ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు తెలంగాణ లో పాలన ఒక కుటుంబం కోసం మాత్రమే పని చేస్తుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం, వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జర్నుతుందన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో పలువురు యువకులు పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగెల్లీ సుధాకర్ గౌడ్,రాష్ట్ర నాయకులు పోతం శెట్టి రవీందర్, సి.ఎన్.రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,మాజీ ఉప సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ మైసోల్ల మత్యగిరి,కనతాల అశోక్ రెడ్డి ,బోళ్ళ సుదర్శన్, బచ్చు శ్రీనివాస్, బందరపు రాములు, మారోజు అనిల్ కుమార్, వార్డ్ మెంబర్ దోగిపర్థీ సంతోష్ మండల ఉపాధ్యక్షులు అంతటి పాండు, దయ్యాల వెంకటేష్, బొడిగే ఆనంద్,కిసాన్ మోర్చ నాయకులు మంద నర్సింహ ,రావుల పద్మా రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు రెగురి అమరేందర్ ,హరీష్,కందుల తానిషా, మాటూరి పెద కిట్టు ,నాగేళ్ళీ పాండు బర్ల మల్లేష్ , పోలు నాగయ్య,బుంగమట్ల మహేష్, రాధరపు మల్లేశం, బైరు మల్లేష్,మందుల నాగరాజు, కొత్త రామచంద్రు గొలనుకొండ అశోక్,బాశవాడ బిక్షం, సోలిపురం జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నాగారం గ్రామంలో బిజెపి జెండాఆవిష్కరణ....

**ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్రావు.**

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్.**

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని నాగారంగ్రామాలలో,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు,ముఖ్య అతిథులుగా పాల్గొని నాగారం గ్రామ శాఖ పోలు నాగయ్య గౌడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు,జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రామరాజ్యము తెలంగాణలో వస్తుందని అప్పుడు బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ,సుఖసంతోషాలతో ఉంటారని మాట్లాడారు, తెలంగాణలో బి ఆర్ఎస్ పాలన మాయ మాటలతో ప్రజలను మోసం చేసుకుంటూ పరిపాలన,కొనసాగిస్తున్న కేసీఆర్ కుటుంబ పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీ.ఎన్. రెడ్డి,జిల్లా నాయకులు బంధారపు,లింగస్వామి దంతూరి సత్తయ్య సీలోజు,శ్రీరాములు, కొత్త రామచంద్రు నాగారం గ్రామ శాఖ బిజెపి పార్టీ అధ్యక్షులు పోలు నాగయ్య గౌడ్,పోలు,అండాలు,ధనలక్ష్మి నాగారం బిజెపి గ్రామ శాఖ



ఉపాధ్యక్షులు మందుల నాగరాజు మందుల లక్ష్మి బిజెపి కార్యకర్తలు కొంపెల్లి,పుండరీక,జూకంటి మహేష్ పోలు పవన్ పోలుబాను లక్ష్మయ్య పోలు పాపి వంగాల కృష్ణవేణి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు రవీంద్ర దాల్వి, పార్లమెంట్ వైస్ ఇంఛార్జి శోభారాణి, జనగాం జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,పిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు నియోజకవర్గం నుండి విజయభేరి సభకు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీ అవకతవకల పై విద్యార్థులు చేస్తున్న దీక్షకు సంపూర్ణ మద్దతు ఉంటుంది

- అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్
- మెరిట్ స్టూడెంట్ లకుపిహెచ్డి సీట్లు ఇవ్వాలి



**భద్రాచలం శుభ తెలంగాణ :** మంగళవారం ఈరోజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరిత హొటల్లో సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ లో ఈ మధ్యకాలంలో జరిగిన పీహెచ్డీ ఎంట్రెన్స్ ఇంటర్వ్యూలో జరిగిన అవకతవకలకు దీక్ష చేస్తున్న విద్యార్థి సంఘాలకు విద్యార్థులకు సంపూర్ణ మద్దతు తెలిపారు, వెంటనే ప్రభుత్వ స్పందించి వీసీ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు,విద్యార్థులకు వెంటనే సెకండ్ లిస్టు పెట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బొడ్డు ఆనంద్ కుమార్, విష్ణువర్ధన్, సాయి కౌశిక్ సుధీర్ కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

- క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి
- హాజరైన జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య క్లినిక్ ను భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా వైద్యాధికారి కే మల్లికార్జునరావు లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ యొక్క ఆరోగ్యం ఇంటింటికి సౌభాగ్యం అని, ప్రతి మంగళవారం మండల పరిధిలోని పిహెచ్సిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులను ముందస్తుగా గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని, తమ యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ వైద్య పరీక్షల రికార్డులు మొత్తం తమ అందుబాటులో కూడా ఉంటాయని కలెక్టర్ కార్యాలయంలో కూడా పర్యవేక్షిస్తామని అన్నారు. అలాగే వైద్యాధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఆరు పీహెచ్సీలు గుండాల బీబీనగర్ పోచంపల్లి నారాయణపురం, వలిగొండ, యాదగిరిగుట్ట లలో మహిళా ఆరోగ్య క్లినిక్ లు అందుబాటులోకి వచ్చాయని 30 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తూ తెలియని ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ముఖ్యంగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ లను ముందస్తుగా గుర్తించి వైద్యం చేయించుకుంటే నయమైపోతుందని, కచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఎంపీపీ నూతి రమేష్ రాజు, ఎంపీడీవో గీతారెడ్డి, జడ్పిటిసి వాకిటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి, సర్పంచ్ బోల్ల లలిత, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా, ఎంపిటీసీలు పల్సం రమేష్ ,పల్లెర్ల భాగ్యమ్మ ,కుందారపు యశోద వివిధ గ్రామాల సర్పంచులు, వైద్యాధికారులు డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ జుబేదా, జిల్లా హెల్త్ యూనియన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, జిల్లా వైద్య యూనియన్ మహిళ ప్రెసిడెంట్ సువర్ణ కుమారి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవేర్‌నెస్ రన్ “గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2023” కోసం స్టీఫెన్ రవీంద్ర టీ-షర్ట్‌ను విడుదల చేశారు



**శుభ తెలంగాణ :**ఈ ప్రయత్నంలో సైబరాబాద్ పోలీసులు రన్ నిర్వాహకులకు అండగా ఉంటారు
ఫిజికల్ మరియు వర్చువల్ మోడ్‌ల ద్వారా 130 దేశాల నుండి 1 లక్ష మంది పాల్గొనే ఈ రన్ అక్టోబర్ 8న జరగనుంది

హైదరాబాద్, సెప్టెంబర్ 12, 2023.....ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన రన్ “క్వాంబియంట్ డెవలపర్స్ – గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్–2023” అక్టోబర్ 8న గచ్చిబౌలి స్టేడియంలో నగరంలో జరగనుంది.
గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన సంక్షిప్త ఆవిష్కరణ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర మంగళవారం దీనికి సంబంధించిన టీ–షర్ట్‌ను విడుదల చేశారు.
లాంచ్ అయిన వెంటనే మిస్టర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, ఇది ఒక వైవిధ్యంతో నడుస్తుందని అన్నారు. ఇది గొప్ప పరుగు. సైబరాబాద్ పోలీసులు గత సంవత్సరం దానితో అనుబంధం పొందారు, ఈ సంవత్సరం కూడా మేము అలాంటి ఈవెంట్‌తో అనుబంధం పొందడం ఆనందంగా ఉంది. ఇది స్పోర్ట్స్ ఈవెంట్ కాదు. మరియు ఇది గ్లోబల్ ఈవెంట్ అని గమనించడానికి నేను సంతోషిస్తున్నాను. 130 దేశాల నుంచి రన్నర్లు పాల్గొనే అవకాశం ఉంది. ఈ ఈవెంట్ తో సహకరించడం సైబరాబాద్ పోలీసులు బాబిస్తున్నారు దానితో సహవాసం చేయడం మాకు గర్వకారణం. సైబరాబాద్ పోలీసులు నిర్వాహకులకు అని విషయాల్లో సహకరిస్తారు అన్నారు
‘బీ లైట్’ అనే థీమ్‌తో 6వ ఎడిషన్ రన్‌లో 130కి పైగా దేశాల నుండి లక్ష మందికి పైగా ప్రజలు పాల్గొంటారని సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు గ్రేస్ (గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్) క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి వెల్లడించారు.
రన్ మూడు వేర్వేరు విభాగాలలో నిర్వహించబడుతుంది 5%ఖ, 10ఖ% మరియు 21.1%ఖ% (హాఫ్ మారథాన్). గచ్చిబౌలి స్టేడియం లో జరగనున్న ఈ కార్యక్రమంలో 25 వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంది.
ఇది హైబ్రిడ్ పద్ధతిలో అనగా ఎభౌతికంగా మరియు వర్చువల్ పద్ధతిలో నిర్వహించబడుతుంది . భారతదేశంలో రెండు వేర్వేరు ఫార్మాట్లలో జరిగే ఏకైక రన్ బహుశా ఇదే. ఎడ్యుకేషన్, ఎర్లీ డిటెక్షన్, ట్రీట్‌మెంట్, రీహాబిలిటేషన్ మరియు అత్యాధునిక పరిశోధనల ద్వారా క్యాన్సర్ భారాన్ని తగ్గించడానికి స్థాపించబడిన హైదరాబాద్‌కు చెందిన లాభాపేక్షలేని సంస్థ %+=ాజజు% క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ రన్ నిర్వహించబడుతుంది. పాల్గొనే ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన దూరాన్ని పరిగెత్తడమే కాకుండా, తమ రిజిస్ట్రేషన్ ఫీజులో కొంత భాగాన్ని క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అవగాహన కోసం విరాళంగా ఇవ్వడం ద్వారా మంచి విషయానికి కూడా సహాయం చేస్తారు” అని డాక్టర్ చినబాబు చెప్పారు.
డాక్టర్ చినబాబు ప్రకారం రన్ యొక్క లక్ష్యాలు క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజల జీవితాలపై అర్థవంతమైన మరియు గణనీయమైన ప్రభావాన్ని చూపడం, సమాజంలో క్యాన్సర్‌ను నిరోధించడానికి మరియు ఎదుర్కోవడానికి శారీరక శ్రమను ప్రోత్సహించడం మరియు ప్రజలు చురుకైన జీవనశైలిని నడిపించడంలో సహాయపడటం. నిరుపేదలను వారి ఇంటి వద్దే ఉచితంగా పరీక్షించడానికి నిధులను సేకరించడానికి.
భారతీయ క్షిపణి శాస్త్రవేత్త, రచయిత మరియు ప్రొఫెసర్ అరుణ్ కుమార్ తివారీ, డాక్టర్ %ూాజీ% అబ్దుల్ కలాంతో కలిసి అనేక పుస్తకాలను రచించారు మరియు వింగ్స్ ఆఫ్ ఫైర్‌తో సహా 5 పుస్తకాలను రచించారు, అందులో భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ %ూాజీ% అబ్దుల్ కలాం యొక్క ఆత్మకథ కూడా ఉంది. ఆయన మాట్లాడుతూ వ్యాధులు బయటి నుండి వస్తాయి, క్యాన్సర్ మాత్రం లోపల నుండి పెరుగుతుంది. ఈ కార్యక్రమానికి వైద్యులు, పోలీసులు కలసి రావడం విశేషం. వైద్యులు శరీరంలోని రోగాన్ని నయం చేస్తే, పోలీసులు సమాజంలోని వ్యాధిని నయం చేస్తారు అన్నారు
గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అట్టడుగు వర్గాలకు క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయం చేస్తుంది. చాలా కణితులను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించినట్లయితే చికిత్స చేయవచ్చు. అయితే, ప్రపంచవ్యాప్తంగా మారుమూల మరియు మురికివాడల్లో నివసించే చాలా మంది ప్రజలు ఈ వాస్తవం గురించి తెలియదు మరియు దురదృష్టవశాత్తు, వారు దీనికి లొంగిపోతున్నారు. కాబట్టి, చేరుకోని వారిని చేరదీసి, ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలనేది మా ప్రగాఢ కోరిక అని ఆయన అన్నారు
ప్రపంచవ్యాప్తంగా ఏటా 9.5 మిలియన్ల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారనేది విస్మయం కలిగిస్తోంది. కాబట్టి, ఎక్కువ మంది దీని బారిన పడకుండా నిరోధించడానికి, ఫౌండేషన్ ఇప్పటివరకు 4 ఖండాలను కవర్ చేస్తూ 10 దేశాలలో ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు, క్యాన్సర్ అవగాహన చర్చలు మరియు క్యాన్సర్ రన్‌లను నిర్వహిస్తోంది.
ఈవెంట్ యొక్క స్పాన్సర్‌ల జాబితా క్వాంబియంట్ డెవలపర్‌లు గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ 2023కి టైటిల్ స్పాన్సర్‌గా ఉన్నారు. ఈ రన్ నాట్‌కో ద్వారా అందించబడింది మరియు మైక్రోసాఫ్ట్, ప్రొవిడెన్స్, %చీవీణజ, వీశీజవతీం.ఏశీఎ,ాఱ ఎముశ్రీస్త్ర% మరియు %ామ్ఖితీ ×మీా% ద్వారా సహ–స్పాన్సర్ చేయబడింది. ఈ ఈవెంట్ %ాజూజ,ాూా%, తెలంగాణ పోలీస్ మరియు గ్లోబల్ గ్రేస్ హెల్త్ భాగస్వామ్యంతో స్పాన్సర్ చేయబడుతోంది మరియు హైదరాబాద్ రన్నర్స్, %చీూూాజూవీ, ాావీజనాూవీ% ఇండియా మరియు %న్ూజూా% సహకారంతో నిర్వహించబడుతోంది.
మీడియా సంప్రదించండి: సోలస్ మీడియా, డి. రామచంద్రం, మొబైల్: 9848042020

# దొంగతనాలకు పాల్పడుతున్న ట్రాన్స్ జెండర్స్ ముఠాను పట్టుకున్న చౌటుప్పల్ పోలీసులు

- చోరీ జరిగిన 24గంటల్లోపే చేదించిన పోలీసులు
- ఐదుగురు ట్రాన్స్ జెండర్స్, ఇద్దరు పురుషులు అరెస్ట్
- తులంన్నర బంగారం గొలుసు,ఆరు చరవాణిలు, ఒక కారు స్వాధీనం..
- ఏసీపీ వై.మొగిలయ్య



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**లింగోజిగూడెం వద్ద జాతీయ రహదారిపై వాహనాన్ని అడ్డగించి తులన్నర గొలుసు లాకెళ్లి న ట్రాన్స్ జెండర్స్ ముఠాను 24గంటల్లోపే చౌటుప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారని చౌటుప్పల్ ఏసిపి వై మొగిలయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి ఏసిపి వై మొగిలయ్య వివరాలను వెల్లడించారు. రాజమండ్రి, కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన మందాల శ్రావణి ,డి రజిత, నడిపుడి మాళవిక, కందపల్లి స్వర్ణ, కర్రి పద్మ అను ట్రాన్స్ జెండర్స్ అలాగే వీరితోపాటు పాశ్వాన్ సాగర్, సానబోయిన దినేష్ అనే ఇద్దరు పురుషులు జాతరలలో డాన్స్ ఈవెంట్స్ చేసుకుని జీవనం సాగిస్తుంటారు. ఈవెంట్ల ద్వారా వచ్చిన డబ్బులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతుంటారు. జల్సాలు చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడ్డారు. వారి అవసరాలకు డబ్బులు సరిపోకపోవడంతో, దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఈనెల 11న రాజమండ్రి నుండి బయలుదేరి రాబోయే వినాయక చవితి పండుగకు ఈవెంట్స్ చేయుటకు గాను పాశ్వాన్ సాగర్ అనే వ్యక్తి కారులో బయలుదేరారు. చౌటుప్పల్ శివారులోని నేషనల్ హైవే 65పైన హెచ్ 9హొటల్ సమీపంలోకి రాగానే, చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామానికి చెందిన ఊదరి రమేష్ రహదారిపై బైక్ పై వెళ్తుండటం గమనించి రమేష్ బైక్ కు అడ్డు తగిలి ఆపారు. అతని వద్ద నుంచి సుమారు తులంన్నర బంగారపు గొలుసు దొంగలించుకొని పారిపోయారు.
చౌటుప్పల్ పోలీసులు దండు మల్కాపురం ఎక్స్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు ట్రాన్స్ జెండర్స్ లను గుర్తించి మంగళవారం ఉదయం సుమారు 6:30 గంటల ప్రాంతంలో అరెస్టు చేశారు. వీరితో పాటు వారికి సహకరిస్తున్న ఇద్దరు పురుషులను కూడా అరెస్టు చేసినట్లు చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య తెలిపారు. వీరి వద్ద నుండి తులం న్నర బంగారం గొలుసు, ఒక్క కారు, 6చరవాణిలను స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా వీరు అబ్దుల్లాపూర్ మెట్టు వద్ద, ఘట్ కేసర్ ప్రాంతాలలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన ఐదుగురు ట్రాన్స్ జెండర్స్ ను, కారు డ్రైవర్లను ఇద్దరిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు ఏసిపి మొగిలయ్య వెల్లడించారు. దొంగతనం జరిగిన మరుసటి రోజునే చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను ఏసిపి మొగిలయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎం మహేష్, ఎస్ఐ యాదగిరి, ఎస్ఐ ధనుంజయ, కానిస్టేబుళ్లు పగిడి శ్రీను, శోభన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు పద్మశాలి టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో ఘనంగా సన్మానం చేశారు. దేవరుప్పుల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న రాపోలు ప్రభాకర్ రాష్ట్రస్థాయి, వేముల శ్రీనివాస్ జిల్లాస్థాయి అవార్డు పొందడంతో తొర్రూరు మండల పిటీడబ్ల్యూఏ,వాకర్స్ అసోసియేషన్, తొర్రూరు మండల పద్మశాలి సంఘము, పోపా,యువజన ,మహిళ పట్టణ సంఘాలు, బాల్యమిత్రులు,బంధువులు, తొర్రూరు,రాయపర్తి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్ బాల్యం నుండి కష్టపడి చదివి అంచలంచలుగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకున్నారని,ఉన్నత విద్యావంతుడు విద్యార్థులకు సమాజానికి ఆదర్శప్రాయమని, రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు రావడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, శ్రీనివాస్,శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఉమేష్, వెంకటేశ్వర్లు,ఉష,కస్తూరి పులెందర్,కూరపాటి సోమయ్య, కందగట్ల సోమశేఖర్, గడ్డం ఈశ్వర్, రమేష్, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతి



**శుభ తెలంగాణ :**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని మున్సిపల్ కమిషనర్ పీ. సరస్వతి అన్నారు. సోమవారం . 7 వార్డ్. 5 వార్డు. 9.వార్డ్ 15వ వార్డ్ నందు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్టు వార్డుల వారిగా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15త్ వార్డులోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్ను పరిశీలించి మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కుళ్లిపోయిన కూరగాయలను కంపోస్ట్ షెడ్డు కు తరలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పార్క్ సందర్శించారు. పార్క్ లో ఉన్న చెత్తాచెదారాన్ని సిబ్బందితో తీయించారు. కూలిన గోడ నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణం చేయవలెనని మేనేజర్ కు ఆదేశించారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతాలను పరిశీలించి శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిలో కలుషితం లేకుండా గేట్ వాల్లను మరమ్మత్తులు చేసి గేట్ వాల్ లీకు కాకుండా ప్యాకింగ్ తాడు చుట్టాలన్నారు. సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త. వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలన్నారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగ్ ను ఎవరైతే ప్లాస్టిక్ వినియోగించినట్లయితే జరిమానా విధించబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి.వార్డ్ ఆఫీసర్లు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com